ఆంధ్రజ్యోతి
హైదరాబాద్ 20 పేజీలు సోమవారం 23-11-2009



రంజాన్, దసరా, దీపావళి ఆఫర్ల సందర్భంగా ఆర్‌ఎస్ బ్రదర్స్ నిర్వహించిన బంపర్ డ్రాలో విజేతను ప్రకటిస్తున్న ఆంధ్రజ్యోతి ఎండీ వేమూరి రాధాకృష్ణ. చిత్రంలో సినీ నటి ఛార్మి తదితరులు ఉన్నారు.



వివరాలు లోపలి పేజీల్లో

# నేడే పోలింగ్

- 150 వార్డులు
- 56,99,015 ఓటర్లు
- 1,310 అభ్యర్థులు
- 5,663 పోలింగ్ స్టేషన్లు
- గ్రేటర్ అభ్యర్థుల్లో ఉత్కంఠ
- ఓటర్లు కనికరించేనా?

కొన్ని రోజులుగా రాజధాని వీధులను ప్రచారంతో హోరెత్తించిన అభ్యర్థుల భవిష్యత్‌పై నేడు ఓటర్లు తీర్పు ఇవ్వనున్నారు. నిన్నటి వరకు గెలుపు నాదే అనే ధీమాతో ఉన్న అభ్యర్థుల గుండెల్లో దడ మొదలైంది. పోలింగ్‌కు ముందురోజునే డబ్బులు చేతులు మారాయి. విందులు, వినోదాలు, కానుకలతో ఓటర్లను ఆకట్టుకున్నారు. అన్ని పార్టీలు ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని లెక్కకు మిక్కిలి హామీల వర్షం కురిపించాయి. సమస్యలను ఎదుర్కొంటున్న సగటు నగరజీవి ఎవరిని గెలిపిస్తాడో మరి !

# పరుగో... పరుగు

## 10K హంగామా

పీపుల్స్‌ప్లాజాలో ఆదివారం జరిగిన 10కె రన్ ఆద్యంతం ఉత్సాహంగా సాగింది. వేలాది మంది ఈ రన్‌లో పాల్గొన్నారు. సినీ నటులు వెంకటేష్, జగపతిబాబు, అల్లు అర్జున్, విష్ణువర్ధన్‌బాబు, దినాజ్, బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్, స్పీకర్ కిరణ్‌కుమార్‌రెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

మరిన్ని ఫొటోలు 20లో

## డీఎస్ డబ్బులు పంచడానికి వచ్చారని..

# బీజేపీ, మజ్లిస్ ఆందోళన

## పోలీసుల లాఠీచార్జి

వివరాలు లోపలి పేజీల్లో